# అడల్ట్స్ ఓన్లీ కథ

బి. వి. వెంకటరావు

# ఆషాఢంలో శ్రావణం


''ఏమ్మా నీలూ ఇంకా నీరసంగా అలా కూర్చున్నావేంటే? నా తల్లివి కదూ. లేచి తెములమ్మా. మళ్ళీ దుర్ముహూర్తం వచ్చేస్తుంది'' అంటూ తొందర చేసింది అనసూయమ్మ మనుమరాల్ని. అయినా ఉలక లేదు. పలకలేదు నీలోత్పల.

''నా తల్లీ! ఏమైందే నీకు? ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ ఉండేదానివి. ఇలా అయిపోయావేంట్రా'' అంది అనసూయమ్మ ఆందోళనగా. సెలయేటి జలపాతంలా గలగలలాడే తన మనుమరాలు ఇలా అశోకవనంలో సీతలా మౌనముద్ర దాల్చి కూర్చోవడాన్ని భరించలేకపోతోంది అనసూయమ్మ. ఏదో పరధ్యానం, ఏ పని చేసినా తడబాటు. 'ఆషాఢంలో ఎడబాటుకే ఈ పిల్లకి ఇంత తడబాటాయితే ఎలా? అయ్యో రామా! తమ కాలంలో అయితే ఆషాఢమాసం వచ్చిందంటే చాలు కొత్తగా పెళ్ళయినవారు అసలు ఒకర్ని ఒకరు చూసుకోవడంగాని, కలుసుకోవడం గాని, మాట్లాడుకోవడం గాని ఉండేది కాదు. కొత్తల్లుడ్ని మళ్ళీ మామగారు శ్రావణంలో తీసుకొని వచ్చి, గడప గడపకి లెక్కపెట్టి కొబ్బరికాయలు కొట్టించి, రకరకాల తంతులు జరిపించేవారు. ఇక ఆ నెలంతా కటిక పత్యం. అపుడపుడే తొలి కలయికలోని తియ్యటి రుచులను చవి చూసి ఉండేవారేమో- ఒకరి కోసం ఒకరు తహతహలాడిపోయేవారు. కానీ ఇపుడేముంది? సంప్రదాయాలూ లేవు. చట్టబండలూ లేవు.

అదిగో ఆ సెల్లుఫోన్లో, గిల్లుఫోన్లో వచ్చాయి. ఇక వాటిల్లో ఒకటే గుసగుసలు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వెళ్ళిపోవడం, కలుసుకోవడం. అంతా పిదప కాలం, పిదప బుద్ధులు అందుకే పెడసరపు సంతానం' స్వగతంగా అనుకుంది అనసూయమ్మ.

మనుమరాలి దగ్గరకెళ్ళి వీపు తట్టింది. పరధ్యానంగా కూర్చొని, దీర్ఘంగా ఆలోచిస్తున్న ఉత్పల తుళ్ళిపడి లేచి తన ఏమరుపాటుకి నవ్వుకుంది చిన్నగా ''ఈ పరధ్యానం ఆ వరధ్యానమేలే. దానికి తగ్గ మందు నేను వేస్తా కదా'' అని గుంభనంగా నవ్వుకున్న అనసూయమ్మ మనుమరాలిని స్నానానికి వెళ్ళమని మళ్ళీ తొందర చేసింది.

నీలోత్పల అనసూయమ్మ కొడుకు పరంధామయ్యకు ఏకైక సంతానం. నలుపు, తెలుపు కాకుండా శ్రీరాముడిలా- నీలం రంగులో ఎంతో ఆకర్షణగా ఉంటుందని 'నీలోత్పల' అని పేరు పెట్టారు. చిన్నప్పటినుంచీ అల్లారుముద్దుగా పెంచారు.



ఒక రకంగా తల్లిదండ్రుల దగ్గర కంటే అనసూయమ్మ దగ్గరే ఆమెకు చనువెక్కువ. ఇటీవలే వేసవికాలపు చివరి లగ్నాల్లో అగ్నివేష్‌తో పెళ్ళి జరిపించారు. మొదటిరాత్రి అయిన కొద్దిరోజులకే ఆషాఢం వచ్చేసింది.

''ఏంటి బామ్మా! నన్ను తొందరచేసి నువ్వు ఎక్కడికో వెళ్ళిపోయావు?'' అంటూ గిలిగింతలు పెట్టిన మనుమరాలి పిలుపుతో ఊహల్లోంచి బయటపడింది అనసూయమ్మ. ఒక్కసారి మనుమరాల్ని ఆపాదమస్తకం సంతృప్తిగా చూసుకుంది. ఆ చూపులో 'తన మనమరాలు తనంత అందగత్తే' అనే అతిశయం నిండి ఉంది.

''ఇంతకీ ఈరోజు ఏ గుడికి తీసుకెళ్తున్నావు నానమ్మా?'' అడిగింది ఉత్పల నానమ్మ మెడ

చుట్టూ చేతులు వేసి గారంగా.

కాలక్షేపమౌతుందని రోజుకో గుడికి తిప్పుతోంది అనసూయమ్మ మనుమరాల్ని.

''మన్మథాలయానికి! నువ్వే వెళ్తావు. నేను రాను'' అంది అనసూయమ్మ.

''మన్మథాలయానికా? అదెక్కడుంది? మన ఊర్లో అలాంటి గుడి ఏదీ లేదే?'' అయోమయంగా అడిగింది ఉత్పల.

''రాత్రి మన ఔట్‌హౌస్‌లో మన్మథుడు వెలిశాడులే. నీ హృదయ చోరుడు.. అగ్నివేష్‌కి ఆషాఢంలో ఒక్కసారి నిన్ను చూపించాలని నాకెందుకో తెగ మనసు రొదపెడుతోంది. అతనేమో అందరు కొత్త పెళ్ళికొడుకుల్లా నిన్ను ఆషాఢం అయినా తనతో పంపించమని గోలచేయక బుద్ధిగా అతని పని అతను చేసుకుంటున్నాడు. నువ్వేమో అతని కోసం ఊహల ఊయలలో తేలిపోతే, పరధ్యానంతో మందమతిలా తయారయ్యావు. అందుకే ఈ రాత్రి మీ అమ్మా నాన్నా వాల్తేరు వెళ్తున్నారు. నువ్వేమో అగ్నివేష్ దగ్గరికి వెళ్తున్నావు. ఊ..త్వరగా తెములు'' అంది అనసూయమ్మ కొంటెగా.


''అమ్మో! అతని దగ్గరికి నేను వెళ్ళను బాబూ'' అంటూ పైకి అయిష్టం నటించింది ఉత్పల.

కానీ లోలోపల ఆనందంగాను ఆశ్చర్యంగాను ఉంది. ఎప్పుడెప్పుడు అగ్నివేష్ ఒడిలో వాలిపోయి, అతని బిగి కౌగిలిలో కరిగిపోవాలని ఆమె మనసు తహతహలాడుతోంది. నానమ్మ ససేమిరా ఆషాఢంలో అల్లుడు అత్తవారింట్లో అడుగుపెట్టకూడదని తెగేసి చెబుతుంది. మరిపుడేమిటి? ఆశ్చర్యంగా ఆమే స్వయంగా అగ్నివేష్ దగ్గరికి పంపిస్తానంటుంది? అగ్నివేష్ ఏం మాయ చేశాడో నానమ్మని. అమ్మో! మహా గడుసరి! ఎదుటివారిని నొప్పించకుండా ఒప్పించి, తన మార్గంలోకి తెచ్చుకోవడంలో సిద్ధహస్తుడు. ఆ విషయం పెళ్ళిచూపుల్లోనే తనకు తెలిసింది. అసలు అతన్ని పెళ్ళిచూపుల్లో మొదటిసారి సిగ్గుల బరువుతో, కనురెప్పలు వాలిపోవడంతో సరిగా చూడనేలేదు తను. 'ఎమ్‌టెక్ చదివి, అలా సిగ్గుపడిపోతున్నావేంటని' అమ్మలక్కలు ఆటపట్టించారు. అది గమనించి అగ్నివేష్ తనే చొరవ తీసుకుని, ఒక్క ఐదు నిమిషాలు తనతో ఏకాంతంగా మాట్లాడాలని నాన్నగారిని కోరాడు. వెంటనే తమని ఒంటరిగా హాలులో వదిలి పెద్దవారు బయటకు వెళ్ళిపోయారు.

ఎదురుగా ఉన్న కుర్చీని దగ్గరకు జరుపుకొని ''మీరు నాకు నచ్చారు. నేను మీకు నచ్చానో లేదో జాగ్రత్తగా చూసి చెప్పండి. ఈ నక్షత్రాలూ, జాతకాలూ నాకు నమ్మకం లేదు. అలాగని మీ పెద్దవారి నమ్మకాన్ని తప్పుపట్టడం లేదు. కానీ మనం ఇంత చదువు చదివి, ఎంత అభివృద్ధి చెందినా జాతకాలంటూ పట్టుబడుతున్నారే తప్ప- ఇద్దరి బ్లడ్ గ్రూపులు ఏమిటి? హెల్త్ కండిషన్ ఏమిటి? ఎయిడ్స్‌లాంటి వ్యాధులు ఉన్నాయేమోనని తెల్సుకోవడం కోసం ఇద్దరి హెల్త్ ప్రొఫైల్స్ ఎంతమంది అడిగి తెలుసుకుంటున్నారు? ఆనక- అంతా అయిపోయిన తర్వాత ఇద్దరిలో ఏ ఒక్కరికి అవాంఛనీయమైన వ్యాధులున్నా- జీవిత భాగస్వామి, పిల్లలు నరకం అనుభవించాలి. అందుకే ఇదుగోండి. నా కంప్లీట్ హెల్త్ మాస్టర్ ప్రొఫైల్. నేను కూడా మీకు నచ్చితే మీది కూడా లేటెస్ట్ హెల్త్ రికార్డు మాకు పంపించండి'' అని అతని చేతిలో ఉన్న ఓ పెద్ద కవరు ఉత్పల కందించాడు. తర్వాత తమ పెద్దవారు వచ్చాక కూడా అదే విషయం చెప్పి వారిని ఒప్పించాడు. సరిగ్గా ఇదే విషయం ఉత్పలకి అతనిపై ఎంతో గౌరవభావాన్ని, ఆరాధనని కలుగజేశాయి. అతని ముక్కుసూటితనం, ఎదుటివారిని నొప్పించకుండా విషయాన్ని విడమరచి చెప్పి ఒప్పించడం ఎంతో నచ్చింది ఉత్పలకి. అంతే అగ్నివేష్ అంటే ఫ్లాట్ అయిపోయింది. పెళ్ళి జరిగిపోయింది.

## లక్కీ హాంసిక

**'దేశముదురు'కి విడుదలైన మొదట్లో చెప్పుకోదగ్గ హిట్ టాక్ రాలేదు. క్రమంగా పుంజుకుని ఇప్పుడు రికార్డుల వైపు పరిగెడుతోంది. ఒక్క నైజాం ఏరియాలోనే ఈ సినిమా 10కోట్ల వరకూ వసూలు చేయవచ్చని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. తొలి చిత్రంతోనే ఇంతటి విజయాన్ని చవిచూసిన హీరోయిన్ హాంసిక ఆనందానికి ఇక హద్దేం వుంటుంది. బాలతారగా 'కోయీ మిల్‌గయా' లాంటి బాలీవుడ్ సినిమాల్లో, హిందీ టీవీ సీరియల్స్‌లో నటించిన హాంసిక- ఇప్పుడు టాలీవుడ్‌లో మరో క్రేజీ స్టార్ అయింది. ఈ పదహారేళ్ల ముంబాయి ముద్దుగుమ్మ అదృష్టం బ్రహ్మాండంగా వుందన్నమాట.**



మొదటి చూపులోనే- బక్కపలుచగా, రివటలా ఉన్న అతన్ని చూసి ''ఇదేంటి? ఇంత నాజూగ్గా ఉన్నాడు?'' అనుకుంది తను. కానీ ఆ ఆరడుగుల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చేతల్లో మాత్రం హార్డ్‌వేర్ ఇంజనీరేనని, పైకి కనిపిస్తున్నంత సాఫ్ట్ కాదని మొదటిరాత్రే తెల్సుకుంది. అసలు అగ్నివేష్ మొదటి రాత్రి చేసిన చిలిపి పనులు వర్ణించాలంటే మరో కాళిదాసు దిగి రావలసిందే.

''వెళ్లనంటే ఎలాగమ్మా? ఎప్పుడూ అతని ధ్యాసలోనే ఉంటున్నావు. అందుకే నేనే అతన్ని పిలిపించాను. ఒక్కసారి కనిపించి వెళ్ళమని'' అన్న అనసూయమ్మ మాటలతో, ఆలోచనలకు స్వస్తి చెప్పి మారు మాట్లాడకుండా స్నానానికి వెళ్ళింది ఉత్పల. ఒంటిపైన నీటి బిందువులతో, శిల్పంలా మెరుస్తున్న శరీరానికి మీగడపె

రుగు, సున్నిపిండి నలుగుపెట్టుకుని, షవర్ కింద చల్లని నీటిలో తనివితీరా జలకాలాడుతోంది. మధ్యమధ్యలో పూర్తి నగ్నంగా, యవ్వనశోభతో మిడిసిపడుతోన్న తన దేహాన్ని చూసుకుంది.


చటుక్కున అగ్నివేష్ గుర్తొచ్చాడు. సిగ్గుల మొగ్గైపోయింది శరీరమంతా. ఇరవై ఏళ్ళనుండీ అపురూపంగా కాపాడుకున్న పూలతోటలాంటి శరీరాన్ని, అతనికోసం పూలతల్పంలా మార్చింది. తన శరీరంలో మారుమూలల దాగి ఉన్న అందాల్ని కూడా నిలువుదోపిడీ చేసిన చిలిపిచోరుడు అగ్నివేష్! మళ్ళీ ఈ రాత్రి అతని బిగి కౌగిలిలో కరిగిపోబోతోంది. ఒక్కసారిగా ఒళ్ళు పులకరించింది. ఉత్పల స్నానం చేసి వచ్చేసరికి సెల్‌లో అగ్నివేష్ పంపిన ఎస్.ఎమ్.ఎస్ ఆమెను గిలిగింతలు పెట్టింది.

★ ★ ★

సాయంసంధ్య ప్రకృతిని సిందూర వర్ణపు చీరతో కప్పేసింది. ఔట్‌హౌస్ ఎదురుగా కొంచెం దూరంలో ఉన్న ఇంద్ర భవనం లాంటి ఇంటి నుండి రూపుదాల్చిన వసంత కన్యలా నడిచి వస్తోంది ఉత్పల. ఆమెకోసమే నవమన్మధునిలా వేచి చూస్తున్నాడు అగ్నివేష్. ఉత్పల నడచి వచ్చే తీరును కుతూహలంగా గమనిస్తున్నాడు. వయ్యారంగా నడిచివస్తోంది. ఆమె గుండె వేగం హెచ్చి, ఆలయ శబ్దం ఆమెకే స్పష్టంగా వినిపిస్తోంది. ఔట్ హౌస్ గడపదాటి లోనికి రావడానికి సంశయిస్తున్న ఆమెను ఎదురెళ్ళి సున్నితంగా తన దక్షిణ హస్తాన్ని ఆమెకందించి పూలగుత్తిని పట్టుకున్నట్టు పట్టుకుని లోనికి నడిపించుకెళ్ళాడు. విశాలమైన బెడ్రూంలో, తెల్లటి బెడ్‌షీటు పరచిన మంచం మీద కూర్చోబెట్టాడు. అంత చల్లగా ఉన్న ఎ.సి.గదిలోనూ ఆవిర్లు వస్తున్నాయి. ఇరువురి శరీరాల్లో నుండి.

''నా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అపర రతీ దేవి గారికి థాంక్స్'' అంటూ ఆమె పక్కనే కూర్చొని సున్నితంగా భుజంపై చెయ్యి వేశాడు. అంతే సున్నితంగా అతడి చేతిని తీసి పక్కకి జరిగింది. అప్పటివరకు ఆ గదిలో పరుచుకున్న రూమ్ ఫ్రెష్‌నర్ సువాసనల్ని ఒక్కసారిగా వ్యాపించిన ఆమె తలలోని మల్లెల పరిమళం డామినేట్ చేసింది. ఆషాఢంలో పూసిన ఆఖరి మల్లెలు కావడంతో మరింత పరిమళాలతో మత్తెక్కిస్తున్నాయి అగ్నివేష్‌ని.

''అమ్మో! ఏమిటి ఇంత సాహసం? నాన్నగారికి గాని తెలిస్తే- ఇంకేమైనా ఉందా? అయినా ఇంకో పది రోజులాగితే శ్రావణం వచ్చేస్తుంది. ఎందుకింత తొందర?'' భయం భయంగా అంది ఉత్పల.




''నేనేమీ నిన్ను పంపమని బామ్మగార్ని బలవంతం చెయ్యలేదు. ఊరికే జస్ట్ క్యాజువల్‌గా వస్తున్నాని చెబితే, నువ్వేదో బెంగపడిపోతున్నావనీ, ఒక్కసారి దేవిగారికి కనిపించి వెళ్ళమంటే వచ్చాను. అయినా నేను మాత్రం నిన్నేమీ చెయ్యనని మాటిచ్చాకే పంపించారు బామ్మ'' అన్నాడు.

''అంటే-నేనే అంతా చేసే దానిలా కనిపిస్తున్నానా మీకు?'' అంటూ చూపులతో చుర చురలాడించింది ఉత్పల. ''అది కాదే-పిచ్చి బంగారం! ఈ దాసుని ఏకాంతసేవలో పరవశించి, నా ఈ శృంగార రసదేవతే ఏదైనా చెయ్యొచ్చు కదా!'' అన్నాడు అగ్నివేష్ ఆమెను ఉడికిస్తూ.

''అంత ఉబలాటం లేదులే నాకు'' అయిష్టం నటించింది ఉత్పల.

కానీ ఎప్పుడెప్పుడు అతను దగ్గరకు తీసుకుంటాడా, అతని కౌగిలిలో గువ్వలా ఒదిగిపోదామా అని ఎదురుచూస్తోంది.

''సరేరా. నేను నిన్నేమీ చేయకుండా నువ్వే అన్నీ చేసేలా చెయ్యనా?''

''మీతరం కాదులే'' అంది బింకంగా.

''పందెం'' అన్నాడు.

''ఏమిటి పందెం?'' అంది

''పందెం నీ అందమే'' అన్నాడతను.

''మల్లెమొగ్గలు, పిల్లబుగ్గలు ఒకటే- విరహంలో గుచ్చుకుంటాయి. సరసంలో విచ్చుకుంటాయి'' అన్నాడు.

ఆమె జడలో నిండుగా తురిమిన మల్లెల పరిమళాన్ని ఆఘ్రాణిస్తూ.

''పైత్యం బాగా పెరిగిపోయింది అయ్యగారికి'' కొంటెగా చూస్తూ అంది.

''అది పైత్యం కాదు తాళలేని విరహం. నీ శరీరంలోని అంగాగాల్ని వర్ణించి నిన్ను వివశురాల్ని చేసెయ్యనా?'' అంటూనే జవాబు కోసం చూడకుండా ఆమెను డబుల్ కాట్ మధ్యలో వెల్లకిల్లా పడుకోబెట్టి, కుడి మోకాలు పైకి ఉండేలా సరిచేశాడు. ఉత్పల పడుకున్న ఆ భంగిమ పాలరాతి శిల్పం పవళించినట్టుంది. ఓసారి ఆమెను తనివితీరా తృప్తిగా చూశాడు. ''ఈ ఐదడుగుల ఆరంగుళాల వయ్యారం, ఇరవై ఆరు అంగుళాల నడుము నయగారం, ఇరవై పేజీల తొలి యవ్వనం నాకే సొంతం'' అంటూ ఆమె చెవిలో గుసగుసలాడాడు.

మెల్లగా లేచి ఆమె పాదాల వేళ్ళని తన చేతి వేళ్ళతో మెల్లగా తాకి, కొద్దిగా వంగి పెదాలతో స్పృశించాడు. ''అబ్బ! గోరింటాకు పెట్టిన నీ పాదాలు చూడు ఎంత అందంగా ఉన్నాయో చిగురుటాకుల్లా. చిగురుటాకుల ఈ పాదాలు- రసహింసల ప్రణయ నాదాలు'' అంటూ ఆమె కాళ్ళ మెట్టెలు, పట్టీలు సవరిస్తున్నాడు.

ఎక్కడో హృదయాంతరాళల్లో జివ్వుమని లాగేసిన భావన ఉత్పలలో. మోకాళ్ళ వరకు జరిగిన చీరలో నుండి కన్పించే నునుపైన ఆమె కాళ్ళను కుచ్చెళ్ళ పైనుండి వేళ్ళతో హార్మోనియం మెట్లను నొక్కినట్టు నొక్కుతూ ''అరటి బోదెల్లాంటి నీ ఊరువులు-సరస సల్లాపకేళికి మేరువులు'' అంటూ ముద్దాడాడు. ఏదో చోద్యం చూస్తున్నట్టు చూస్తున్న ఉత్పలలోని నవనాడులూ ఒక్కసారి జివ్వుమన్నాయి. అక్కడినుండి అతని చూపులు నగిషీలు చెక్కిన శృంగార శిల్పం లాంటి ఆమె నడుం మీద నిలిచాయి. నిగనిగలాడుతున్న ఆ నడుంపై తేలిన నర్మదానది పాయల్లాంటి పల్చటి మడతలను చేతులతో తడిమాడు. రెండు చేతులను నడుం చుట్టూ బిగించాడు. సరిగ్గా అతని అరచేతుల్లో సరిపోయేంత సన్నగా ఉందది. ''ఈ నడుమందం-ఎంత నడమంత్రం? మిడిసిపడుతోంది రేసు గుర్రంలా-ఒడిసి పడతా నాపిడికిట-కళ్ళెమేస్తా నా కౌగిట' అంటూ రెండు చేతులతో బిగించాడు. ఉక్కిరిబిక్కిరయింది ఉత్పల. ఏదో రియాక్షన్-సన్నగా మొదలవడం ఆమెకు స్పష్టంగా తెలుస్తోంది. అయినా ఎంత మాత్రం చలించకూడదని నిగ్రహించుకుంటోంది.

''బ్రహ్మగోరు సోకిందేమో ఈ ముద్దుగుమ్మకి- పాల సంద్రంలో సుడిగుండమల్లె మారే నాజూకు నడుముకి'' అంటూ పల్చని లోతైన ఆమె నాభిని గాఢంగా చుంబించాడు. అంతే..ఒక్కసారిగా ఏదో పెను సంచలనం ఉత్పలలో-శరీరంలో వేల వోల్టుల విద్యుత్తు ప్రవహించినట్టు తియ్యని షాక్! ఉలిక్కిపడింది. అయినా తమాయించుకోవాలని పళ్ళబిగువున ప్రయత్నిస్తోంది. అగ్నివేష్ పెదవులపై ఓ చిరుదరహాసం విరిసింది. విజయానికి సూచనగా.

''పాలాక్షుని చేజారిన శంఖం- మెడవంపుల్లో దాగిన పొంకం'' అంటూ నున్నని ఆమె మెడ

నిమిరాడు. ''ముక్కు సంపెంగ, బుగ్గ పున్నాగ, పలు వరస దానిమ్మ, మేని ఛాయ నేరేడమ్మ'' అంటూ చెవిలో గుసగుసలాడి, తమ్మెలను ముని పంటితో నొక్కి కనులపైన, నుదిటిపైన ముద్దుల వర్షం కురిపించాడు.

''ఈ దొండపళ్ళ పెదవులు చుంబిస్తే మరీ ఎర్రబడి పోతాయేమో'' అంటూ చటుక్కున ఎర్రటి ఆమె పెదవులను చుంబించాడు. అంతే. ఇక అప్పటి వరకూ అతి బలవంతంగా తనని తాను నిగ్రహించుకుంటూ వచ్చిన ఉత్పల ఇంక నిలువలేకపోయింది. ఒక్కసారిగా రెండు చేతులతో అతన్ని చుట్టేసి, తననేదేదో చేసేయమన్నట్టు బలంగా తన వైపు అదుముకుంది. అతనికి ఆమె పట్టునుండి విడిపించుకోవడం కష్టంగా ఉంది. బలవంతంగా కొద్ది ఎడంగా జరిగి ఆమెని తనివితీరా చూశాడు. చీర, రవికలు స్థానభ్రంశం చెందాయి. అర్థనగ్నంగా మారిన ఆమె శరీరానికి పమిటను తీసి కప్పాడు అగ్నివేష్. ఒక్కసారిగా ఎంతో అసహనంగా ఫీలయింది ఉత్పల. ''అదేంటో విప్పవలసిన సమయంలో కప్పుతున్నారేంటి?'' తమకంగా అడిగింది.

ఉవ్వెత్తున ఎగసిన అల ఒక్కసారి నేలమీద పడి ముక్కలు ముక్కలైనట్టైంది- ఆమెలోని ఆవేశం. ''ప్లీజ్! అగ్నివేష్ ప్లీజ్ ఒక్కసారి'' అంటూ అభ్యర్థిస్తూ కౌగిలించుకోబోయింది.

''ఉత్పలా ప్లీజ్! కంట్రోల్ యువర్ సెల్ఫ్. మరో పది రోజులాగు. ఇంక రోజూ స్వర్గమే! నీతో ఒక్కరోజు ఏకాంతంగా గడపడానికి బామ్మను ఒప్పించి, నిన్ను రప్పించానుగానీ, అందరూ అరిష్టమని, అనర్థమని తలచే ఆషాఢంలో నిన్ను అనుభవించడానికి కాదు. నిన్ను ఉడికించడానికే అలా రెచ్చగొట్టాను గాని పెద్దల మనోభావాల్ని, సంప్రదాయాల్ని తోసిరాజనడానికి కాదు. ఆషాఢం ఒక్కనెల విడిగా ఉండలేక, దొంగచాటుగా కల్సుకొని ఆ సుఖం కోసం వెంపర్లాడే వారికీ, మనకూ తేడా ఏముంటుంది? ఇంత ఏకాంతం దొరికినా నిగ్రహించుకొని నిలబడడమే మన శీలానికి పరీక్ష. ప్లీజ్ నన్ను అర్థం చేసుకో'' అంటూ ఆమె తలపై చెయ్యివేసి ప్రేమగా నిమిరి గుండెలకు హత్తుకున్నాడు. సరిగ్గా అప్పుడు తలెత్తి అతని కళ్ళలోకి చూసింది ఎంతో ఆరాధనగా ఆమె. 'ఎంత గొప్ప నిగ్రహమితనిది? ఎలా సాధ్యమైంది అగ్నివేష్‌కి- ఇంత చిన్న వయసులో!' అనుకుంటూ అతన్ని అల్లుకుపోయింది.

అప్పటికి సరిగ్గా అర్ధరాత్రి పన్నెండు గంటలు చూపిస్తోంది గడియారం. బాత్రూం నుంచి స్నానం చేసి వచ్చిన ఉత్పల తన పొడవాటి జడలో నలిగిపోయిన పూలను తీసి డస్ట్‌బిన్‌లో వేసింది.

కానీ నలిగిపోయిన చీరను చూసుకొని 'నానమ్మ ఏమనుకుంటుంది? ఛీ-పాడు' ఏం చేయాలా అని ఆలోచనలో పడింది. సరిగ్గా అప్పుడు అలాంటిదే మరో చీర తీసి కట్టుకోమన్నాడు అగ్నివేష్. ''ఇదెక్కడిది?'' ఆశ్చర్యంగా అడిగింది ఉత్పల.

''నీకోసమే తెచ్చాను'' అన్నాడతను.

''ఎందుకు?'' ఆశ్చర్యపోయింది.

''నువ్వు కట్టుకొచ్చిన చీర నలిగిపోతుందిగా అందుకని'' అన్నాడు. ''నేను ఈ చీరనే కట్టుకొస్తానని మీకెలా తెల్సు?'' ఆశ్చర్యంగా అడిగింది.

''నీకున్న అన్ని చీరల్లోనూ నీకు బాగా ఇష్టమైంది, నాకు బాగా నచ్చింది ఈ చీరేగా అందుకే. అదే కట్టుకొస్తానని నేనూహించాను'' అంటూ గుంభనంగా నవ్వాడు.

''అమ్మో! ఎంత గడుసరి!'' అని చటుక్కున అతన్ని ముద్దుపెట్టుకుంది.

అతనిచ్చిన చీర కట్టుకుని, చెరిగిపోయిన తలని చక్కగా దువ్వి జడేసుకుంటూ ''ఒసే ఉత్పలా! నీ మొగుడు చాలా జాగ్రత్తగా ఉండాలి సుమా! నీకు కోపం వస్తే ఈ జడతోనే వాడి మెడకు ఉరెయ్యొచ్చు'' అని జడేసేటప్పుడు నానమ్మ అనే మాటలు గుర్తొచ్చి చిన్నగా నవ్వుకుంది. పొడవాటి మల్లెచెండును మెల్లగా అందించాడతను.

మరీ ఆశ్చర్యపోయింది ఉత్పల. ''ఇవి ఇప్పుడెందుకు?'' అని అడిగింది. ''బామ్మ నిన్నెలా పంపిందో అలా మరల అప్పగించాలి కదా'' అన్నాడు. క్షణాల్లో తను ఎంత ఫ్రెష్‌గా ముస్తాబై వచ్చిందో మరల అలాగే తయారైందామె. బయలుదేరేముందు అడిగాడు ఉత్పలని..''పందెంలో ఎవరు గెలిచారు?''

''నన్ను రప్పించి ఆషాఢంలో శ్రావణాన్ని తెప్పించి, మీరు గెలిచారు. శ్రావణం వచ్చిందనుకున్న రాత్రి కూడా 'ఆషాఢాన్ని' అలాగే పదిలంగా ఉంచి నన్ను గెలిపించారు'' ముసిముసి నవ్వులు నవ్వుతూ చెప్పింది ఉత్పల. ''అంతేకాదు. మనిద్దరి మీద నమ్మకంతో ఇంత ఏకాంతాన్ని కల్పించిన బామ్మగారి నమ్మకాన్ని వమ్ము చేయక ఆమెని కూడా గెలిపించాము'' అంటూ ఉత్పలను పొదివిపట్టుకొని, తనివితీరా ముద్దాడాడు.

కొద్దిసేపట్లో ఉత్పలని తీసికెళ్ళి బామ్మకు గుమ్మం బయట నుండే అప్పగించాడు. తిరిగి వచ్చేప్పుడు ''బామ్మగారూ! ఉత్పలను నేనేం చెయ్యలేదు. కావాలంటే చూసుకోండి, ఎలా వచ్చిందాన్ని అలాగే 'నలగకుండా' అప్పజెప్పాను'' అన్నాడు.

''ఓరి దొంగభడవా!'' అంటూ అనసూయమ్మ అగ్నివేష్ చెవి మెలితిప్పింది సున్నితంగా.

☆

## రవితేజ త్రిపాత్రాభినయం

**ఇటీవల తమిళంలో విడుదలై విజయఢంకా మోగించిన 'వరలక్ష్మి' సినిమాని తెలుగులో రవితేజతో నిర్మించాలని సన్నాహాలు జరుగుతున్నాయట. ఈ తమిళ చిత్రంలో అజిత్ మూడు పాత్రల్ని పోషించి శభాష్ అనిపించుకున్నాడు. తండ్రి, ఇద్దరు కొడుకులుగా త్రిపాత్రాభియం చేసే చాన్స్ రవితేజకి ఇప్పుడు లభిస్తోంది. కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలోనే ఈ తెలుగు సినిమా కూడా నిర్మాణం జరగవచ్చని అంటున్నారు.**

